భారతదేశవ్యవసాయ రంగంలో నిరుద్యోగం

వ్యవసాయ ఆర్థికవిధానమే ప్రధానంగా ఉన్న భారత దేశంలో వ్యవసాయ కార్మికులూ, భూమిపై ఆధారపడి జీవించే తదితర సన్నకారు రైతుల జీవన ప్రమాణ స్థాయినీ, ఆ రంగంలో ఉన్న వివరీత నిరుద్యోగ పరిస్థితినీ యీ వ్యాసంలో శ్రీ హెచ్ పి టాండన్ 'కురుక్షేత్ర' పత్రికలో వ్రాసిన యీ వ్యాసంలో వివరించారు

['కురుక్షేత్ర' పత్రికను భారత ప్రభుత్వ ప్రచురణశాఖ ప్రకటిస్తోంది ఈ పత్రికలో సమాజశాస్త్రాభివృద్ధి కార్యక్రమంపై సమాచారముంటుంది ఢిల్లీలో ప్రపంచ వ్యవసాయ ప్రదర్శన ప్రత్యేక సంచికలో ఈ వ్యాసం ప్రచురింపబడింది]

'గ్రామీణ జిల్లాల్లో జన్మించిన కోట్లాది ప్రజలకు వ్యవసాయ జీవితం మినహా మరో మార్గంలేదు ఇతర పరిశ్రమలు, పనికివస్తారనుకొన్న వారిని ఎన్నకుని, ఎంతమందికి ఉద్యోగవకాశతి అవకాశముంటుందో సుమారుగా అంత మందినే ఆకర్షిస్తాయి కాని వ్యవసాయంలో చాల అధిక సంఖ్యాకులు ఉండిపోయారు వ్యవసాయంలో ఎన్నికోగాని, నిరాకరణగాని సాధ్యం కాదు ఎందువల్లనంటే, నిరాకరింపబడినవారందరూ ఎక్కడకు వెళ్తారు?" (లూయీ హెచ్ హోవార్డు)

భారతదేశంలో వ్యవసాయం వృత్తీ కాదు, వ్యాపారమూ కాదు, పరిశ్రమా కాదు అదొక జీవిత విధానం అంతే రైతుకు ప్రత్యామ్నాయ వృత్తిలేదు లాభదాయకంగాని భూములపై రైతుల్లో చాల ఎక్కువ శాతం పని చేయటమే దీనికి నిదర్శనం సుమారుగా 5 దింట నాలుగు వంతులు వ్యవసాయదారులు సంవత్సరంలో రెండువంతుల కాలం నిరుద్యోగులుగా ఉన్నారనీ, లేదా పూర్తి కాలం ఉద్యోగం కాకుండా ఉన్నారనీ అధికారిక పోత్పత్తిదర్యాప్తు సంఘం (1952) అంచనా వేసింది ఇక వ్యవసాయ కార్మికుల స్థితి మరీ అధ్వాన్నం లాభదాయకమైన క్షేత్రాల్లోనే వారికి పని లభిస్తుంది ఆ పనికూడా వ్యవసాయ తరుణంలోనే లభిస్తుంది దేశంలో సుమారు 8½ కోట్ల వ్యవసాయ కార్మికులున్నారని వ్యవసాయ కార్మికదర్యాప్తులో (1951) అంచనా వేయబడింది

ఈ కార్మికుల్లో రెండు రకాలున్నాయి

(1) శాశ్వాతిక కార్మికుడు (2) పాలేరు

ఎప్పుడు పని ఉంటే అప్పుడు ఆ పనిలోకి తీసుకొనబడేవారుశాశ్వాతిక కార్మికులుగానూ, రైతు ఇంచుమించు సంవత్సరం పొడవునా తన నౌకరీగా ఉంచుకొనే వారిని పాలేర్లుగానూ చెప్పవచ్చు

వ్యవసాయ కార్మికుల్లో 85 శాతం శాశ్వాతిక కార్మికులే వారెల్లప్పుడు పని వెతుక్కుంటూనే ఉండాలి ఆ పని దొరకడంతో సులభమైంది కాదు సూటికి 15 మందే పాలేర్లు శాశ్వాతిక కూలీకి సంవత్సరంలో 3 వందల రోజులపాటు పని ఉంటుందని వ్యవసాయ దర్యాప్తు సంఘం అంచనా వేసింది ఈ రెండు వందలరోజుల్లో, 167 రోజులే వారికి వ్యవసాయపు పని దొరకుతుంది వారు మిగతా 83 రోజుల్లో ఏవో పనులు చేసుకుంటారు ఆవిధంగా వారు 165 రోజులపాటు పూర్తిగా నిరుద్యోగంలో ఉంటున్నారు, అతిమ్మా 2 వందల రోజుల్లోనూ కొన్ని రోజుల్లో కొంత పని దొరకుతోంది మరోచోట పనికి పనిదొరకుండా ఉన్నప్పుడు, వ్యవసాయ కార్మికులకు ఏదో రెండు మడిచెక్కలుంటే, దానిపై కొంతకాలం పూర్తి పని చేసుకోగలడు

కారణాలు

ఇంత పెద్ద సంఖ్యలో తప్పనిసరిగా వ్యవసాయ కార్మికులుగా ఉండిపోవడానికి కారణాలివి

1 భూమిపై విపరీతభారం 2 వ్యవసాయ తరుణం, స్వభావంతో కూడుకొన్నపని 3 భూమిని త్వరితంగా సాగుబడిలోనికి తెచ్చే విధానం లేకపోవడం 4 గ్రామీణ జనాభా కదలిక లేకుండా స్థిరపడిపోవడం 5 సాంఘిక అవరోధాలు, 6 ఉపవృత్తులకొరత

వ్యవసాయంపై ఆధారపడి జీవించే జనాభా నిష్పత్తినిబట్టి, ఈ క్రింది లెక్కలను చూస్తే భూమిపై విపరీత భార మున్నట్టు స్పష్టపడుతుంది

భారతదేశం 70 6 శాతం, అమెరికా 12 8 శాతం, ఇంగ్లాండు 50 శాతం

ఆ దేశాల్లో ఉండే భూకమతాల పరిమాణంతో పోల్చిచూసినా, వాస్తవమే రుజువవుతుంది

అమెరికాలో 145 ఎ, ఇంగ్లాండులో 62 ఎ, ఫ్రాన్సు 20 ఎ, జర్మనీ 21, భారత దేశం 7 5 ఎ

భారతదేశంలో ఉన్న భూకమతాల్లో, 16 8 శాతం ఒక ఎకరంకన్నా తక్కువ 59% శాతం 5 ఎకరాలలోపు ఉన్నాయి ఈ పరిస్థితికి జనాభాత్వరితి గతిని పెరగడమూ, వారసత్వం కారణాలూ కారణాలు

భూకమతాలు అదేపనిగా తగ్గిపోతూంటే, నిరుద్యోగమూ, పాక్షిక నిరుద్యోగమూ పెరుగుతూనేఉంటుంది

పంజాబులో రైతులు సంవత్సరంలో మూడునెలలకాలం నిరుద్యోగులుగా ఉన్నట్లు పంజాబు నిరుద్యోగసంఘం (1937-38) అంచనా వేసింది భారత దేశంలో అభివృద్ధి పొంది, భాగా గిట్టుబడులున్న రాష్ట్రంలోనే ఉన్న పరిస్థితి ఈవిధంగా ఉంది ఇక తతిమ్మా చోట్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది వ్యవసాయతరుణం కాగపుడు, శాశ్వాతిక కార్మికునకు నిరుద్యోగం తప్పనిసరి అవుతూంది

భూమిని పాగులోనికి తేవడం ద్వారా నిరుద్యోగ సమస్యను కొంత మేరకూ పరిష్కరించవచ్చు కాని ఆపని సక్రమంగా చేయబడలేదు ఈసమస్యనే కేంద్ర ట్రాక్టరు సంస్థా, రాష్ట్రీ ట్రాక్టరు క్షేత్రాలు కొంతమేరకు ఈపని చేశాయి కార్మిక జనాభా కదలకు అనేక కారణాలమూలంగా పేదరికం అన్నిటికంటే ముఖ్యమైంది కాబట్టి వారు తమగ్రామాలనుండి కదల్లేరు అందువలన సరిపడిన భూమి లేనప్పుడు, వారు తప్పనిసరిగా కార్మికులుగా పనిచేయవలసి వస్తోంది

సమాజంలో హరిజనులవంటివారికి ఉన్న వృత్తులు తీసుకోకపోవడానికి సాంఘిక అవరోధాలు అడ్డు నిలుస్తున్నాయి జీవితంతోరకు, మరేవృత్తి లేక వారు కార్మికులుగా పనిచేయవలసి వస్తోంది.

ఉపవృత్తుల సౌకర్యాలు లేకపోవటం కూడా నిరుద్యోగానికి చాల ముఖ్యమైన కారణం ఈ సందర్భంలో గృహ పరిశ్రమల పాత్ర ముఖ్యమైనది

నిరుద్యోగ తొలగింపుకు సూచనలు

నిరుద్యోగమూ, పాక్షిక నిరుద్యోగ నిరోధానికి ఈ క్రింది సూచనలు చేయబడ్డాయి

1 వ్యవసాయాన్ని ఒకపరిక్రమగా ప్రణాళికాబద్ధం చేయడం (రస్యాలో వలె)

2 జనాభా పెరుగుదల నరికట్టడం

3 లాభదాయకమైన కమతాలను దృఢ పర్చడమూ, వాటిని భూపాం దించడమూ

4 బహుళ పంటలకు నీటిపారుదల సౌకర్యాలేర్పరచడం

5 ప్రత్యామ్నాయ ఉద్యోగం (ఎ) గ్రామాల్లో భూమిని సేద్యంలోనికి తీసుకు రావడం వగైరా (బి) నగరాల్లో పనిచూపడం

6 సాంఘిక అవరోధాలను తొలగించుట

7 కనీస వేతనాల నిర్ణయం

8 సామాజికాభివృద్ధి, శిక్షణ

9 కార్మిక సహకార సంఘాలనూ, యూనియనులనూ ఏర్పరచడం (పంచవర్ష ప్రణాళికల్లో సూచించినట్లుగా)

10 భూదాన, గ్రామీణ పరిశ్రమల్లో పనిచూపడం

11 గ్రామీణ, గృహ పరిశ్రమల స్థాపన

గృహ పరిశ్రమలు

గ్రామీణ, గృహ పరిశ్రమలు నిరుద్యోగ, పాక్షిక నిరుద్యోగ సమస్యలను ఈ క్రింది రూపాల్లో పరిష్కరించగలవు

(1) పూర్తిపని, (2) ఉపవృత్తి, (3) ఖాళీసమయపు కార్యక్రమాలు గ్రామీణ, గృహపరిశ్రమలు మాత్రమే పూర్తి నిరుద్యోగ, పాక్షిక నిరుద్యోగ సమస్యలను పరిష్కరించగలవన్న విషయం గ్రామస్థులు ఈ క్రింది వివరింపబడిన పరిమితుల్లో పనిచేయవలసి ఉంది

(1) అతడక్కడనుండి కదలని స్థితి, (2) అతని తక్కువస్థాయి సాంకేతిక సామర్థ్యమూ, (3) కట్టుబడి కొరత, (4) తక్కువ ఎరవతిదొరికే అవకాశం, (5) తక్కువ చదువు, తక్కువ వృత్తి శిక్షణ, (6) పీజల్ పనిస్వభావం

గ్రామీణ, గృహపరిశ్రమల వలన వారికి కలిగే లాభాలివి:

1 ఈ పరిశ్రమలు, కుటుంబంలోని యితర సభ్యులకు పని అవకాశం కల్పించడం

2 స్థానికంగా ముడిసరుకు సాధారణంగా లభ్యం కావడం

3 కళాత్మక చేతి పరిశ్రమలకు బాగా డిమాండున్నది

4 సంకలనకలబద్ధతలు పూర్తిగా నుపయోగం కాకుండా ఉండడం

5 కొత్త పద్ధతులు లభిస్తాయి

6 పంచవర్ష ప్రణాళికల ద్వారా, గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సదుపాయం ఏర్పడుతూండడం

7 ఉత్పత్తికీ, మార్కెటింగుకూ, సాంకేతిక, ఆర్థిక సహాయాలు చేసేటందుకు అఖిలభారత సంఘాలేర్పడడం

8 సామాజికాభివృద్ధి కార్యక్రమం వలన వారికి కావలసిన విజ్ఞానము ఏర్పడడం, గ్రామాలకు సౌకర్యాలేర్పడడం, వృత్తి శిక్షణకు వీలు కల్పించడం

వ్యవసాయ కార్మికుని, భూమిలేని కార్మికులలోనూ పేదరికం ఉత్పత్తి తక్కువగా ఉండడానికి కారణాలివి

1 వేతనాలు చాలతక్కువ

2 నిస్సహాయులుగా ఉండడంవలన, వారు కార్మికులుగా ఉన్నారుకాని, ఇష్టంవుండికాదు

3 పురాతనమైన, బాధాదాయకంకాని, ఉత్పత్తి పద్ధతులు

4 కార్మికులకు విద్యలేదు వారికి శ్రద్ధా, బాధ్యతా లేదు

5 వారి ఆరోగ్యం చాల బలహీనమైంది

6 వారి జీవన ప్రమాణ స్థాయి చాలతక్కువ అందువల్ల వారి కనుమానసిక బాధలు,

దర్యాప్తుసంఘం అభిప్రాయాలు

కార్మిక మంత్రిత్వశాఖ 812 గ్రామాల్లో, సుమారు లక్ష కుటుంబాల సంగతి పర్యాప్త సాగించి, ఈ క్రింది అభిప్రాయాలు వెల్లడించబడ్డాయి

1 5 కోట్ల 80 లక్షల గ్రామీణ కుటుంబాల్లో 1 కోటి 70 లక్షల 60 శేల కుటుంబాలు వ్యవసాయ కార్మిక కుటుంబాలు (సుమారు 30 శాతం)

2 వ్యవసాయ కార్మికకుటుంబాల్లో 50 శాతం కుటుంబాలకు భూమిలేదు

3 వ్యవసాయ కార్మికుల్లో సుమారు 85 శాతం శాశ్వాతికం 15 శాతం పాలేర్లు కూడా

4 వ్యవసాయ కార్మిక కుటుంబం సగటు ఎనిక 3 26 ఇంచుమించు అందరూ పురుషులూ, స్త్రీలల్లో సగం మంది, పదిహేండ్లపైబడ్డ ఎల్లలందరూ పని చేస్తారు

5 గ్రామీణ కార్మికుల్లో 26 శాతానికి మాత్రమే ఉపవృత్తులున్నాయి వ్యవసాయ కార్మికుల్లో 18 3 శాతానికి మాత్రమే ఉపవృత్తు లున్నాయి

6 ఉద్యోగకాలం (పాక్షిక ఉద్యోగకాలంతోసహా), సంవత్సరంలో సగటున 218 రోజులుంది పాలేరుకు 326 రోజులు, శాశ్వాతిక కార్మికునకు 200 రోజులూ పనిదొరుకుతుంది

7 వ్యవసాయ కార్మికునకు పనిబట్టీ కాలపరిమితి (నెలకరో, పాలుకరో) పైనా, నగదు రూపంలోనో, లేక వస్తురూపంలోనో చెల్లింపబడ్తుంది రోజుకూలీ పురుషులకు రు 1-1 6, స్త్రీలకు రు 0 10 9 (ఫ్యాక్టరీ కార్మికునకు సగటు ఆదాయం రు 3 6 6)

8 వ్యవసాయ కార్మికులకు జాతీయ వేతనబిల్లు ప్రకారం, రు 48 వందల కోట్ల జాతీయ వ్యవసాయాదాయంలోనూ, రు 5 వందల కోట్లు మాత్రమే అనగా 10 5 శాతం మాత్రమే వారికి ముడ్తుంది

9 వ్యవసాయ కార్మికకుటుంబానికి సగటున సంవత్సరంఆదాయం రు 447, తలసరి ఆదాయం రు 104

ఒక్క ఆహారానికే, వ్యవసాయ కార్మికుడు తన ఆదాయంలో 85 3 శాతమూ, ఒట్టపైన 6 3 శాతమూ, తదితర విషయాలపై 8 4 శాతమూ ఖర్చు పెట్టవలసి వస్తోంది

11 వ్యవసాయ కార్మిక కుటుంబాల్లో సుమారు 45 శాతం అప్పుల్లో ఉన్నాయి సగటు అప్పుకు కుటుంబానికి రు 47/ లుంది అప్పులున్న కుటుంబాలలో కుటుంబానికి సగటు అప్పు రు 147 లుంది శాశ్వాతిక కార్మికులకన్నా (రు 100) పాలేళ్ళకు అప్పు రు143) ఎక్కువ వుంది

12 అప్పు ప్రధానంగా ఉత్పత్తికోసమనగోలుకూ, సాంఘికలక్ష్యాల కొరకు చేయబడుతుంది

18 అప్పులు దొరికే ప్రధాన వనరులు [ఎ] యజమానులు (21 శాతం) [బి] కొట్టుయజమానులు (ర 7 శాతం), [సి, డి] బంధువులు, స్నేహితులు 36 1 శాతం, [ఇ] సహకార సంఘాలు (1 శాతం), అప్పిచ్చువారు (36 2 శాతం)

పట్టణాలవైపు మొగ్గు

త్వరితగతిని పారిశ్రామికమయంచేయాలన్నది ప్రణాళిక లక్ష్యాల్లో ఒకటి ఆధునికార్థంలో, దేశం పారిశ్రామికీకరణ కొన్ని దశాబ్దాల క్రితమే ప్రారంభమైంది పారిశ్రామికీకరణ ఫలితం గ్రామీణ జీవితంపై తీవ్రంగా పడింది పెద్ద నగరాలు పెరిపోందాయి గ్రామాల్లో లభించని ఉద్యోగావకాశాలను ఈ నగరాలు పెద్దగా కల్పించాయి తత్ఫలితంగా నగరాలవైపు మొగ్గు ప్రారంభమైంది ధనవంతులైన భూస్వాములు జీవిత సుఖాలకై నగరాలకెక్కినా, అత్యధికభాగం ఉద్యోగముకొరకే వలసకొల్పడం జరిగింది ఈవిధంగా నగరాలకు వలసకొల్పడం వలన గ్రామాలపై కొంత వత్తిడితగ్గింది కాని, మరల జనాభా పెరుగుదలవలన ఆ వత్తిడి తిరిగి ఏర్పడింది

ఈ వలస బాధతోకూడిన వలస ప్రయాణమే పేద కార్మికులు, లేక భూమిలేని రైతులు, లేక కౌళ్ళగుట్ట బడిన కౌలుదార్లు, సాధ్యమయినంత త్వరలో తిరిగి భూమిని సేద్యం చేయాలనే ఆకాంక్షతో బలవంతంగానే గ్రామాలకు వలసపోట్టారు

ఈ విధంగా నగరాలకు వలసవెళ్లిన వారిలో, కొంతమంది నగరాల్లో కాళ్ళ తింగా ఉండక, నాట్లూ, కోతల తరణంలో తిరిగి గ్రామాలకు వస్తారు ఫ్యాక్టరీల్లో పోజన కాకపోవుటలోనూ, ఉత్పత్తిలోనూ, వీజలేగా వచ్చేమార్పులనుబట్టిచూస్తే, ఈవిషయం కేటు తెల్లమవుతుంది అందువలన, జనాభా నగరాలకు కావడమన్నది వ్యవసాయ కార్మికుల దీనస్థితి పరిష్కారం కాదు వారు గ్రామాల్లోనే ఉండిపోయి, అక్కడనే ఉద్యోగ వసతి కల్పించేటట్లు చూడాలి

గ్రామాల్లో, జీవితానికి పుసరమైన జీవిత ప్రాథమికావుసరాలను ఏర్పరిస్తే నగరాలకు జనాభా ప్రయాణం కొంత మేరకు అరికట్టవచ్చు ఈ విషయంలోనే, సమాజ వికాస కేంద్ర కార్యక్రమం విలువ తెలిసివస్తుంది

వెనుకబడిన వ్యవసాయం

వ్యవసాయ ఆర్థిక విధానం తయారైనా, వెనుకబడిన ఆర్థిక విధానంగా ఉండడమేగా అది కేవలజీవనాధార భూతమైన ఆర్థిక విధానమే గ్రామీణ ప్రాంతానికి సగటు తలసరి సంవత్సర ఆదాయం రు 160లు మాత్రమే ఇది సగటు ఆదాయం మాత్రమే గ్రామస్థుని అతిస్వల్ప బేదా చాలసాధారణ ఆదాయంఅంటే న్నాతక్కువ అవైనా ఆ గ్రామస్థులతో కృషి చేస్తేను వచ్చే ఆదాయమది ఈ పరిస్థితి కారణాలందరకూ తెలిసినవే అయినప్పటికీ, ప్రముఖకరమైనదేమంటే, సగటు ఆదాయం ఎప్పుడూ ఒకే మాదిరిగా లేకపోవడం దానికొక కారణం వాతావరణం వర్షాభావం వలన పంటలు లేకపోవడం, భారీ వర్షాలవలన వరదలు సంభవిస్తాయి ఈ రెండూ రైతును నాశనంచేస్తాయి అందువలన, రైతులకు రెండవ ఆధారమున్నది చాలా అవసరం ఆ రెండవ ఆధారమే ఉపవృత్తులు

ఉపవృత్తుల వలన, గ్రామీణులకు ఎక్కువ ఉద్యోగవసతి ఏర్పడడమే గాక, వారికి కొనుగోలుశక్తి కూడా పెరుగుతుంది వ్యవసాయ కార్మిక దర్యాప్తు సంఘం అంచనా ప్రకారం, గ్రామీణ కుటుంబపు ఆదాయంలో 71 శాతం ఆహారం క్రిందనే ఖర్చయిపోతుంది అందువలన, వారి తదితర జీవితావుసరాలకు మిగిలేది చాలకొద్దిగా ఆదాయం కాబట్టి, గ్రామమూ, గ్రామీణ పరిశ్రమలూ, పంటపండకపోయినపుడు భీకరంగానూ, అదనపు ఆదాయ వనరుగానూ వారికి ఉపయోగపడ్తాయనీ గ్రామీణులంగుర్తించటట్లు చేయవలసివుంది సమాజాభివృద్ధి కార్యక్రమం, గ్రామీణ జీవితంలో ఈ విషయంపై ఎక్కువగా నొక్కి చెప్పింది బ్లాకు ఉద్యోగు లీభావాన్ని గ్రామీణుల్లో బాగా ప్రచారం చేసి ప్రజలవగతం చేసుకునేటట్లు చేయడం ఉపయోగకరం

కాని, రైతులు తమ భూమినివదలి గ్రామీణ లేక గృహపరిశ్రమల్లోనో పూర్తి ఉద్యోగాన్ని స్వీకరించడానికి విముఖత్వం చూపడం, ఈ ప్రయత్నాలకు ఒక పెద్ద చిక్కు ఏర్పడింది భూమి తన పూర్వీకులనుండి వచ్చిన పవిత్ర ధర్మకర్తృత్వ ఆస్థిగా గ్రామీణుడు భావిస్తాడు ఆ భూమి తన గౌరవానికీ, సమాజ ప్రతిష్ఠకూ చిహ్నంగా అతడు తలపోస్తాడు అతడా భూమిని ఎంతో కడ్డుపరిస్థితుల్లో తప్ప వదలిపెట్టడు అతడు తన భూమి నమ్మి ఆ సొమ్ములు వ్యక్తిగతంగానో, లేక సహకార సంఘాలద్వారా స్వీకరించినట్లయితే వినియోగిస్తే అతడు బాగా చేయగలడు, కాని, అందుకు పెద్ద అవరోధం అతని విముఖత్వమే

ఆచార్య వినోబాభావే భూదానోద్యమం కూడా ఈ పథంవైపుకే తీసుకుపోయేచర్య భూమిని వ్యక్తిగత ఆస్థిగా భావించక, సామూహిక ఆస్థిగా పరిగణించాలనే అవగాహనను స్పష్టంచడం భూదాన ఉద్యమం లక్ష్యం ఈ తత్వంయొక్క ఫలితమే గ్రామదానం సంయుక్తి యాజమాన్యం భావాన్ని ప్రయోగించి, ఉపవృత్తులను ప్రారంభించడానికి, గ్రామదాన భూములు అత్యున్నతమైనవి ప్రపంచంలోకి ఉద్యమం వైపే చూస్తున్నది ఈ ఉద్యమం ప్రశాంత విప్లవం ఈ ప్రశాంత విప్లవం, భారత గ్రామాల 80 కోట్ల జనాభా జీవితాలను మార్చడమేగాక, ప్రధానంగా వ్యవసాయార్థిక విధానమున్న బడుగుదేశాల జీవితాలను కూడా మారుస్తుంది

గమనిక

సినిమాలకూ, ఫిలింపరిశ్రమకూ సంబంధించిన వార్తలనూ, విశేషాలను ఆదివారం సంచికకు ప్రచురణకోసం పంప దలచినవారు ఈ క్రింది అడ్రెసుకు సకాలంలో పంపగోరతాం

సినిమా ఎడిటర్
'విశాలాంధ్ర'
విజయవాడ-2

వసంత గీతి

కౌముది

యిది కాశ్యపు పునర్నవోత్సవ
వేళావిశేషమో!
యిది ప్రకృతి స్వయంవరోజ్వల
సుముహూర్తా గమనమో!
గుండెలు చిగురిస్తున్నయి
తనువులు పులకిస్తున్నయి
నామనన్నగ శృంగసరత్
ఝరీపటల రావమువలె
నడేమో ఆశల
ఘోషలు వినిపిస్తున్నాయి
విరసన్న వసుమకన్యలు
తుమ్మెదకై నవ్విన్నట్లు
తన భావిని తలచితలచి
హసిస్తుంది జనావళి
సుమసుమమూ శ్వందించెడి
మరందాలు త్రాగిత్రాగి
సోలిపోవు తుమ్మెదవలె
నర్తిస్తున్నది హృదిహృది
ఔనీ యితుసంక్రమణంవలె
రేపటికిక మన ఆశలు
రూపుధరించక తప్పదు!
నేటికుచిర స్వప్నజగతి
రేపటి వాస్తవిక ప్రగతి
మొన్నటివరకు నగ్నంగా
నర్తించిన ప్రకృతి
నవకిసలయవ వసనధారి
యయి గారము లొలుకునటుల!
అంతస్సులు నెత్తిగి రేపు
అంతరాలు నశిస్తాయి
అరుణోజ్వల నవ్యోషస
కిరణావళి శ్లోకపు
యిరులను సంధిస్తుంది!
నిన్నటివర కాకలిలో
ఆక్రోసించిన పికమ్ము
మధురరాగ సుధలనేడు
హృదయము కదిలించునటుల
శోకం ఆకలిక్లేశం
అంతరించగలదు రేపు
భూతధాత్రి స్వర్ణగాత్రి
ప్రేమమూర్తియై జీవన
రాగం వినిపిస్తుంది
ఔను రేపు
సరభక్షక సక్తంచర
విజేఘాంసకు
చరమాంకం
శాంతికి సమధర్మానికి
మానవతకు ప్రేమలతకు
పావనతకు
పునర్భవం

విశాలాంధ్ర

స్కెచ్ — పరీక్ష

సంధ్యాదేవి

క్లాసంతా నిశ్శబ్దంగా వుంది!

విద్యార్థినుల కళ్ళన్నీ పేర్లు దిద్దుతూన్న హెడ్మాస్టరీ మాస్టారిమీదనే కేంద్రీకరింపబడి ప్రశ్నార్థకంగా చూస్తున్నాయి!

అందరి నేత్రాల్లోనూ స్పష్టంగా బహిర్గతమవుతున్న ప్రశ్న ఒక్కటే!

ఈసారి ఫస్టుమార్కు ఎవరికి?

మేస్టారు దిద్ది ప్రక్కన పెడుతున్న పేపర్లసంఖ్య పెరిగి, దిద్దవలసిన వాటి సంఖ్య తగ్గుతున్నకొద్దీ విద్యార్థినులలో ఆత్రుత ద్విగుణీకృత మవుతున్నది!

మాస్టారు పేపర్లుదిద్దటం పూర్తిచేసి కళ్ళజోడు సవరించుకుని క్లాసులోకి చూస్తూ అన్నారు "ఫస్టుమార్కు అనుపమది" అని!

అందరికళ్ళూ ఒక్కసారిగా మేస్టారి మీదినుండి క్లాసులో ఆఖరిబెంచీమీద ఒకమూలగా కూర్చున్న అనుపమమీద పడ్డాయి

అందరి కళ్ళూ తనమీద పడేసరికి అనుపమ బిత్తరపోయి సిగ్గుతో తలొంచుకుని పుస్తకం తిరగవేయసాగింది! ప్రక్కనే కూర్చున్న ఉమ "అమా, నీ వెంక అదృష్టవంతురాలివమ్మా!" అంది భుజం తడుతూ

"అదృష్టంకాదు! తెలివితేటలను!" అని సవరించింది అదృష్ట, దురదృష్టాల మీద నమ్మకంలేని సరోజామె

ఎప్పుడూ మౌనంగాఉండే అనుపమ ఈపరాయణృతతో సిగ్గుపడి మరింత మౌనం వహించింది

"తెలివితేటలతో పాటు, అదృష్ట మూ కూడా ఉండిగనకనే ఫస్టు మార్కు! లేకపోతే ఇంతకు ముందెన రన్నా పరుసగా రెండుసార్లు ఫస్టు మార్కు తెచ్చుకోగలిగినా!" అంది ఉమ

ఈ మాటలకు చిరునవ్వు నవ్వింది అనుపమ ఆ నవ్వులో విసాదమేగాని ఆనందం లేదనేవిషయం గ్రహించగలిగింది దగ్గరగా కూర్చున్న ఒక్క ఉమ మాత్రమే

ఏదో అడుగుదామని ఉమ అనుపమ దగ్గరకు జరుగుతూండగా యింతలో బెల్ మోగింది

క్లాసంతా కేరుకున్నాక అడిగింది ఉమ "ఫస్టు మార్కు వచ్చినందుకు సమ్మా నీలో కనపడించకే! ఇందాక అలా కన్నావేమిటి అనుపమా?"

"మరేం చేయమన్నావు! మీరంతా నా అదృష్టాన్నిగూర్చి వాగడుతూంటే చూచి ఏడుపొచ్చింది పనయ్యింది! ఏడవటం మర్యాద కాదు గనుక ఆ ఏడుపును నవ్వుగా మార్చుకున్నాను అలాంటినవ్వు యింకెలా ఉంటుంది?" అన్నది అనుపమ!

"బాగుంది! లేనిదాన్ని ఉన్నదని పొగడితేనే ఉబ్బిపోతారే కొందరు అలాంటప్పుడు ఉన్నదున్నట్లన్నందుకు నంతోషించేబదులు విచారించడ మేమిటి? నీ మాటలు విచిత్రంగా ఉన్నాయి అనుపమా!" అంది ఉమ సూటిగా కళ్ళలోకిచూస్తూ

"అది నిజమే ఉమా! కాని జీవిత పరీక్షలోతప్పి తన్నులతిన్న నా అదృష్టాన్ని క్లాసుపరీక్షలో మార్కులు రాకపోవటంచూసి మీరంతా పొగడుతూంటే నవ్వాలో, ఏడ్వాలో నాకు తెలియలేదు" అంటూండగానే మాట గద్గదమై ముఖం మేఘావృతమైనది అనుపమకు

ఈ హఠాత్పరిణామానికి చకితురాలై మరింత దగ్గరకు జరిగి అనుపమ భుజంపై చేయివేసి, ముంగురులను సర్దుతూ "ఎందుకు బాధపడతావు అనుపమా, నిన్న మొదటచూసినప్పటినుండీ కూడా గమనిస్తూనే ఉన్నాను నీ సుందరవదనంలో ఎప్పుడూ ఏదో విషాదరేఖ ప్రత్యక్షమవుతూనే ఉంటూంది ఏదో తెలియని బాధ అవక్షణమూ గుర్తిస్తూనే ఉన్నాను నీ బిందెవరకూ ఆనందంగా ఉండగా నేనెన్నడూ చూడలేదు ఎందుకుబాధపడతావు అనుపమా! రోజులూ, వారాలూకాదు వెలలుగా మన్తున్నాను నీ బాధ అదేమిటో నాకు చెప్పగూడదా నీ బాధ నాక్కూడా బాధకల్గిస్తూంది" అంది ఉమ ఓదార్చుతూ

దీనవదనంతో ఉమ కళ్ళలోనికి చూస్తూ నిట్టూర్చింది అనుపమ "ఏం చెప్పను ఉమా! ఇన్నాళ్లూ నూతిలో కాపలా మాకన్న వారింట కడిపాను తెలియని చోటికొచ్చాను ఇచట ఎలా మెలగాలో తెలియక భయపడుతున్న నాకు నవ్వొక పెద్ద అండగా దొరికావు ఈ నాడు నీమాటలలోని ఊరట నిన్న నాకు కలిగిన దగ్గరదానిని చేశాయి నా విచారానికి కారణ మడుగుతున్నావు గదూ! కాని వినిమాత్రం ఏంలాభం ఉమా! నా జీవితమే ఒక పెద్ద దురదృష్టాల స్రోతస్సు! కన్నీళ్లకడలి అదంతా తెలుసుకుని నీ మనసుకూడా పాడు చేసుకోవటం ఎందుకు ఉమా!"

"అలాగనకు అనుపమా! అడగాలని ఎంతోకాలంగా అనుకుంటూనే ఉన్నాను! ఆదేమిటో తెలుసుకుంటేనే గాని నాకు మనశ్శాంతి ఉండదు నీవిన్నపు చెప్పకతప్పదు" అంది ఉమ పట్టుబడుతూ

మరో నిట్టూర్పు విడచి ప్రారంభించింది అనుపమ సరే, విను ఉమా, మాదో చిన్న పల్లెటూరు మా నాన్నగారికి మంచి ఆస్తి ఉంది ముగ్గురు అన్నదమ్ముల మధ్య నేను ఒక్కదాన్నే అడపిల్లను అందుకు తగినట్టే అందరూ నన్ను మితిమీరి గారాబంగా చూసేవారు అందులోనూ మా నాన్నగారు మరీను

కాని, ఉమా! నన్ను దురదృష్టికి తెచ్చింది వారి గారాబమేనను కుంటాను మా నాన్నగారు పాతకాలం మనిషి అందువల్లనే నాకు తెలిసీ, తెలియని రోజుల్లోనే నా వివాహం జరిగింది మా అత్తవారిల్లు కూడా మాఊళ్లోనే ఆడాడలా జరుగకపోతే నా పరిస్థితి నేడిలా ఉండకపోనేమో!

నా వివాహానికి ముందే మా ఆడబిడ్డ వివాహం జరిగింది కాని దురదృష్టవశాత్తు ఆ అమాయకురాలు చిన్నతనంలోనే పెళ్ళయిన కొద్ది మాసాలకు విధవరాలయింది మా అత్తవారికి కూడా ఒక్కగానొక్క ఆడపిల్ల అయినందువల్ల ఆ ఎల్లా చూసి వారెంతో బాధపడ్డారు అవివాహమే పుణ్యవాహం చేయాలనే ఉద్దేశ్యానికి దారితీసింది అమ్మాయి పెద్దదయింతరువాత ఊళ్లోని సంఘ సంస్కర్తల ప్రోత్సాహంతో పునర్వివాహం చేయ నిశ్చయించి మా నాన్నగారి సలహా అడిగాడు కాని పూర్వాచార పరాయణులైన మా నాన్నగారి రాయి కదిలించక అడగకచ్చినవారిని ఏమేమో అన్నారు

ఆమె తన గాథ నంతా ఈ విధంగా చెప్పింది

"మా నాన్నగారి మాటలనే త్రోసిపుచ్చి మా మామగారు మా ఆడబిడ్డకు ఎక్కువ కట్నమిచ్చి మరల వివాహం చేశారు ఆ పెండ్లికి మా నాన్న మా ఇంట్లో వారెవ్వరినీ పిలవనివ్వలేదు దాంతో

మాకన్నవారికి, అత్తవారికి మాటలు లేకుండాపోయింది ఊరిలో కొంత మంది మీ అత్తవారి కుటుంబాన్ని బహిష్కరించాలనేవారు వారిలో మా నాన్న ఒకరు

మా గ్రామం ఘనకుల పుణ్యమా అంటూ మా నాన్న నా శుభకార్యా

(మిగతా 6 వ పేజీలో)

'పండుగ నృత్యం'

చిత్రకారుడు. — శ్రీ కళ్యాణ ప్రసాద్‌శర్మ

కథానిక

చివరకు మిగిలేవి?

—సుబ్బారావు శాస్త్రి

చిన్నప్పుడు—

శేఖరం మాస్టారు అంటే నా కెంత కోపమో చెప్పలేను. అందుకు కారణం కూడా లేకపోలేదు. ఉంది

నేను ఎలిమెంటరీ స్కూల్లో చదువుతున్న రోజుల్లో ఆయన మా క్లాసు మాస్టారు

నేను అయిదో క్లాసు ప్యాస్ అయి, ఆరో క్లాసులోనికెళ్ళే, ఆయన అయిదో క్లాసునుంచి, ఆరో క్లాసు టీచరు అయినారు ఇలాగే, అయిదో తరగతి నుంచీ, ఎనిమిదో తరగతివరకూ, నేను ఎలిమెంటరీ స్కూల్లో వున్నంతకాలం నన్ను వెంటాడి, నా నా బాధ బూ పెట్టేడు ఆయన

ఆడ పిల్లలముందు నాచేత గుంజీలు తీయించేడు బెంచి మీద నించో పెట్టేడు, చింత రుమ్మతో విపు చిల్లు కొట్టేడు దూళ్లకర్రతో బుండలు విరగ్గొట్టేడు

ఆరో క్లాసులో భూగోళం ప్రశ్నలకు జవాబులు చెప్పలేకపోతే, ఇద్దరు ఆడపిల్లలచేత జవాబులు చెప్పించి, వాళ్లచేత నా చెంపలు వాయించేడు

అందులో వజ్రకాంతం అనే అమ్మాయి నాసూబ గీయలేనాగ ఎంతగట్టిగా కొట్టిందనుకున్నారు! ఆ దెబ్బ యిప్పటికీ నేమర్చిపోలేదు

నేను ఆవేశిస్తుంటుకున్నాను

నేను పెద్దయినా, నాన్నగారిలాగ అంటి ఉద్యోగం చేస్తున్నప్పుడు ఈ మాస్టార్ని తోడ్డుమీద నించోపెట్టి, ఆ చెంపా యీ చెంపా ఎడా పెడా వజ్రకాంతంలాంటి గట్టిగా కొట్టాలి అని

నుండురోజు చెంపలు వాయిరచేస్తాను రెండోరోజు గట్టిగా మెట్టికాయలు మొట్టేసి, మూడోరోజు చింత కుళ్ళతో దబదబా బాదేస్తాను

ఇప్పుడు చిన్నప్రాణి నా బట్టి యింతలా కొడుతున్నాడు కానీ, చెప్పు నేనూ నాన్నగారిలాంత పెద్దవాడి యి, పెద్ద ఉద్యోగం చేస్తుంటే ఏంగట్టి గడుపు?

నేను పెద్దవాడినయ్యాక తప్పకుండా పగతీర్చుకుంటాను.

♦ ♦ ♦

పెద్దప్పుడు

నేను పెద్దవాడినయ్యాను నాన్న గారికంటే పొడుగ్గా అయ్యాను పేంటూ, కోటూ, బూటూ వేసుకుంటున్నాను హైదరాబాదులో ప్రొఫెసర్ ఉద్యోగం చేస్తున్నాను

ఇన్ని రోజుల తర్వాత, ఇప్పుడు మళ్ళీ యూరూకు వచ్చాను

ఊరంతా కాలా మారిపోయింది అప్పుడు బావున్నంత బాగులేదు ఊళ్ళు

ప్రొద్దుట బజారుకెళ్ళి, యింటికి వస్తున్నప్పుడు వజ్రకాంతం కనపించింది ముందు పోల్చలేక పోయాను.

వజ్రకాంతమే నన్ను పలకరించింది వజ్రకాంతంకూడా బాగా పెద్దదయిపోయింది చింపిరిజుత్తూ, చింకి చీరా, బాకెట్టూ, అని బాగా మారిపోయినవి వేసుకుంది ఒక చిన్నపిల్లను ఎత్తుకుంది ఆమె వెంట యింకో యిద్దరు పిల్లలు ఉన్నారు

'ఈ పిల్లలెవరూ' అని అడిగేను

వజ్రకాంతం నవ్వింది నాకూ నవ్వొచ్చింది వాళ్ళు వజ్రకాంతం పిల్లలే!

'నేనెళ్ళాను చంటిదానికి జ్వరం వస్తోంది హాస్పిటల్‌కు తీసుకువెళ్ళాను అని చెప్పింది

వజ్రకాంతాన్ని చూస్తే నాకు జాలివేసింది జేబులోనించి ఓరూపాయి తీసి, 'యీ రూపాయితో పిల్లలకేకున్నా కొనిపెట్టు అని యిచ్చాను

వజ్రకాంతం ముందు పుచ్చుకోలేదు బలవంతంమీద పుచ్చుకొని మీరింకో రూపాయి కూడా ఉంటారు అంది

నేను ఆశ్చర్యపోతూ 'ఎందుకూ? అని అడిగేను

'నేను మీరెండుచెంపలూ వాయిస్తే, యిప్పుడు ఒక రూపాయే యిచ్చారు మరి మరో రూపాయి రావాలిగా' మర్చిపోయారా!

లేదు మర్చిపోలేదు ఆ రూపాయి యింకోసారి యిచ్చుకుంటాలే! అన్నాను అప్పుడు, నా చెంపలు వాయించిన మరోపల్ల మాణిక్యం గుర్తు వచ్చి 'మాణిక్యం యీ వూళ్ళోనే వుందా? అని అడిగేను

'పాపం లేదు! అంది

'మరెక్కడుందనీ?

'చచ్చిపోయి మా దేళ్ళు అయింది అంది

బాగుండె రుచ్చుమంది 'అయ్యో పాపం! చాలామంచిది అన్నాను

'నేనెళ్ళొస్తాను హాస్పిటలు కెట్టేస్తారు అని చెప్పి వజ్రకాంతం వెళ్ళిపోయింది

నేను చిన్నప్పటి పంగతులన్నీ తలుచుకుంటూ నడుస్తూ వస్తున్నాను

ఇంతలో ఓ కుర్రాడు గబగబా పరిగెత్తుకుంటూవచ్చి, నన్ను గభాలున గుద్దేసి ఆగనయినా ఆగకుండా పారిపోయాడు

అంతలోనే శేఖరం మాస్టారు కనిపించారు

'మాస్టారూ!' అని కేకేసి, గబగబా వెళ్లి 'నమస్కారం అండి! బావున్నారా! అని పలకరించాను

ఆయన నన్ను వెంటనే పోల్చలేకపోయారు వంగి కాళ్ళు చూసుకుంటున్నారు

'ఎవరయిందండీ? అని అడిగేను

'ఎవరో కుర్రాడు రాయి విసిరేసి పారిపోయాడు అని తీక్షి తగిలేదే, గురితప్పి కాలికి తగిలింది అన్నారు

ఎవరండీ వాడు!'

'ఎవరో, బల్లో చదువుకునే కుర్రాడే! ఏనో గుంజీలు తీయించానో, కొట్టాలనో కాపంపట్టి' ఈ విధంగా సాధించాడు పరిశ్యాలేదులే, అదేపోతుంది! అటూ యింత పట్టి తీసి ఆ గాయంమీద పోశారు

ఇప్పుడు పోల్చారు నన్ను, 'ఎంత వాడివయ్యావ్! అని అంతే మొహం చేసుకొన్నాడు

ఆయన్ని మాస్టారంటే నాకెంతో జాలివేసింది

చింకి పంచా, చింకి చొక్కా వేసుకొన్నారు కోటూ, చెప్పులూలేవు కళ్ళద్దాలు మాత్రం ఉన్నాయి

'రండి—కాఫీతాగుదాం!' అని ఎదిచూశారు

కొంచెం బలవంతంమీద హోటల్‌కి వచ్చేరు మాస్టారు

'టిఫిన్ తీసుకుంటారా?'

'వద్దులే!, పోనీ, నీ యిష్టం!' అన్నారు

టిఫిన్లూ, కాఫీ తీసుకున్నాం

'మా చదువులకీ, యీ చదువులకీ బాగా తేడా వచ్చేసిందండి మాస్టారు!' అన్నాను

'చదువులమాట దెవులా వున్నా పిల్లలలో బాగామార్పు వచ్చిందయ్యా అప్పుడు మిమ్మల్ని పోల్చలేకపోతే ఎంత గట్టిగా కొట్టేవాణ్ని? కానీ, మీరు పెద్దవన్నా కిరిపేవారా రుప్పుడు చూడు గట్టిగాతడితే తిన్న వానికిసిగ్గు వుతున్నారు కానీ, మా కర్తవ్యం మేలనెరపేర్చవలసిందేగా' అన్నారు మాస్టారు

షాపం! యింతమంది పిల్లలకు చదువు చెప్పి వాళ్లని నా అంతివేసి పెద్దవాళ్ళనిచేసిన మాస్టారికిమిగిలేది వాళ్ళచేత తిట్లూ, దెబ్బలూ, చింకిబట్ట లేనా!

చిన్నప్పుడు మీలాగే మాస్టార్ని తిట్టినందుకు నేనుకూడా మనసులో బాధపడ్డాను మీరుకూడా పెద్దవాళ్ళు అయ్యాక తప్పకుండా బాధ పడతారు కానీ, ఆబాధనుంచి తప్పించుకునే కిటుకు మాద్గ రేఁదు

స్నేహకారం

'చరిత్ర పరిశోధకులు వెలగ 2-0-0 రచన శ్రీ కోన వేంకటరాయశర్మ ప్రకాశకులు వేంకట్రామా అండ్‌కో విజయవాడ

♦ ♦ ♦

'సీతాకళ్యాణం' (నాటకం) వెలగ 1-8-0 రచన; శ్రీ నాగశ్రీ అండ్ దరిశి వీరరాఘవస్వామి ప్రకాశకులు ఆంధ్రరత్న బుక్‌డిపో తెనాలి

♦ ♦ ♦

'శ్రీమద్భాగవతం మహత్యం వెలగ 1-0-0 రచన శ్రీ పుసపండా ప్రకాశకులు భాగవత ప్రచారక సంఘం, రాజమండ్రి

♦ ♦ ♦

అనేక భరతనాట్య ప్రదర్శనలిచ్చి ప్రశంసలు పొందిన

బేబీ రాధ, వయస్సు 6 సం.

పరీక్ష

(8 వ పేజీ తరువాయి)

నికి అల్లుణ్ణి ఒక్కరినే తీసుకువచ్చారు

ఆ శుభదినమునముత్తైదువులతో మా యిల్లు కిళకిళలాడింది నా పడక గదిని ఎంతో మనోహరంగా అలంకరించారు నన్ను చూచి మా పెద్ద వాళ్లంతా జగదీశ్వరుని భాగ్యశాలివనీ పుందని ముసిసిపోయారు

మావారు వచ్చారు, తింటు పూర్తి అయింది

ఆరోజు రాత్రి "ఎంత మూర్ఖుడు మీ నాన్న పెళ్లిచేసిన తండ్రి కొడుకుకు తన బిడ్డకు ఎలా పనికివస్తాడని నన్ను ఎలిచాడు 'నా తండ్రిని గౌరవించినా నాడే నేను తనకు అల్లుడవని చెప్పు మీ నాన్నతో నలుగురి బందువులలో మా వారిని అవమానించడం నన్ను అవమానించడమే ఆ తండ్రికి నీవు కూతురువు కాబట్టి అంధాకా అఘోరించమంటూ' వంచిగోళ్ళయినా ముట్టుకగది విడచి కోపంతో వెళ్ళిపోయారు మావారు

ఆ రాత్రి శివరాత్రిగా మారినందుకు దుఃఖిస్తూ దేవతలకు మ్రొక్కి నా కంటినీటితో ఇష్టదైవానికి అభిషేకం చేశాను కాని, ఏ దైవము నా మొరాలకించడు కాబోలు! కిన్నెవారిల్లే గతి అయింది

నాకు సంగీతంకూడా నేర్పించారు ఆ సంగీతం వర్ణాలు జాటి కృతులు, తరంగాలలోకి వచ్చేసరికి వాటిలోని భావశృంగారం నన్ను బాధపెట్టేది

"ఎందుకు అనూ గత గాథంతా! ఇప్పుడేం జేయాలన్నది ఆలోచించు' అంది ఉమ

"కాదు ఉమా! విన నా భావిని గురించి నిర్ణయాలు అంత తేలిక విషయం కాదు' అంటూ ఆమె తన చిన్న వయస్సులో వచ్చిన కష్టాల వివరంగా ఇంకా ఈ విధంగా భారంగా చెప్పింది

మా చిన్నన్నయ్య పట్నంలో కాలేజీలో చదువుతున్నాడు మా అన్నయ్యలలో చొరవ, ధైర్యం కలవాడు మా చిన్నన్నయ్య ఒక్కడే ఎప్పుడు ఇంటికొచ్చినా నన్నుగురించి మా నాన్నగారితో ఘర్షణ పడి వెళ్తూండేవాడు మా చిన్నన్నయ్యకు నేనంటే ఎంతో ఇష్టం మాతోపాటు చెల్లికికూడా భాగంపెట్టాలనేవాడు

వేసవి కలవులకు మా చిన్నన్నయ్య ఇంటికి వచ్చాడు సరుయంచూచి మా నాన్నగారితో "దేశం మారినా, ధర్మంమారినా మీ పట్టుదలమానకా మీ పెద్దవాళ్ళ పట్టుదల దావాగ్నిలో చెల్లి జీవితం దగ్ధంచేస్తారా? మీరుచేసిన పాపాన్ని గూర్చి మీరేమైనా ఆలోచిస్తున్నారా!" అని అన్నాడు

మా నాన్నగారు "ఏ మిటో యిగుడ్డొచ్చి పిల్ల స్కెర్రిచించిందట సంఘమునకు నన్నారా? మళ్ళా అనుకున్నారా! అన్నారు

మా అన్నయ్య తన పట్టుదల వీడలేదు

మా అన్నయ్య మా అత్తవారింటికి వెళ్లి వారితో ఏమి మాట్లాడినాడో ఏమో వాళ్ళే తెలియాలి గాని మంచి రోజు చూసి నాకు కానుకలనిన వస్తువులూ నాలిచ్చి మా చిన్నన్నయ్య నన్ను మా అత్తవారింటికి తీసుకొని వెళ్ళాడు నేను మనస్సులో మా చిన్నన్నయ్యకు, దేవుళ్లకు నమస్కరించి మా అత్తవారిట్లో కాలుపెట్టాను

అత్తవారింట్లో ప్రవేశించానే గాని, ఇంట్లోవారి ఆదరణను కించెత్తయినా పొందలేక పోయాను

సూర్యుడు తనచాడ్డితే చుక్కలన్నీ మక్కలౌతాయి భర్త ఆదరణ ఉంటే లోకులూ ఆదరిస్తారు కాని, తన భార్య అన్నదికి ఒక్కర్తే ఆ ఇంట్లో ఉన్నదనేది తెలియగట్టు నా భర్త ప్రవర్తించేవారు ఆలాంటప్పుడు తితిమ్మి వారికి అ ఇష్టం కాక నా బ్రతుకు సుఖంగా ఎలా వుంటుంది?

ఇంటిదు చాకిరీచేసి నేకండిన పదార్థాలు అందరికీ పడ్డించేదాను కాని నాభర్తకు మా అత్తగారు పడ్డించేవారు ఆమెలేనప్పుడు ప్రక్కనేఉన్న మా పెద్దత్తగారువచ్చి పడ్డించేవారు నా భర్త భోజనానంతరం గొడ్డవాడిలో నిద్రించడానికి వెళ్ళిపోయేవారు ఇట్లా సంవత్సరం జరిగినా నా భర్తతో నేనే మాట్లాడి ఎరుగను అత్తవారింటికొచ్చిన కొత్తలోనే మాకిన్న వారింటికి వెళ్ళాను, వారిలో ఎట్టి సంబంధాలు పెట్టుకోనకుండా మీరు చెప్పినట్లు మెలగేదనని నాతో బాండు రాయించుకొన్న కారణంగా కన్న వారింటికి పోనీనేను పగటంతా చాకిరీ చేసి రాత్రి నిద్రపట్టక ఆలోచిస్తూ కూర్చుండేదాను

నా భర్త వజ్ర హృదయుడైనా, వారిచక్కని రంగులభరితమైనవస్తువు వారి దగ్గరకు లాక్కుపెళ్ళినా మనస్సు వారికంత దగ్గరగా వెళ్ళదో వారు నాకంతదూరముగా మెలిగేవారు. ఆదరించేవారు ఓదార్చేవారు లేని నా బ్రతుకు పై నాకే అసహ్యంవేసి పట్టుదలనే ప్రధానంగా అంది ఉమ

"కాదు ఉమా! విన నా భావిని గురించి నిర్ణయాలు అంత తేలిక విషయం కాదు' అంటూ ఆమె తన చిన్న వయస్సులో వచ్చిన కష్టాల వివరంగా ఇంకా ఈ విధంగా భారంగా చెప్పింది

మా చిన్నన్నయ్య పట్నంలో కాలేజీలో చదువుతున్నాడు మా అన్నయ్యలలో చొరవ, ధైర్యం కలవాడు మా చిన్నన్నయ్య ఒక్కడే ఎప్పుడు ఇంటికొచ్చినా నన్నుగురించి మా నాన్నగారితో ఘర్షణ పడి వెళ్తూండేవాడు మా చిన్నన్నయ్యకు నేనంటే ఎంతో ఇష్టం మాతోపాటు చెల్లికికూడా భాగంపెట్టాలనేవాడు

వేసవి కలవులకు మా చిన్నన్నయ్య ఇంటికి వచ్చాడు సరుయంచూచి మా నాన్నగారితో "దేశం మారినా, ధర్మంమారినా మీ పట్టుదలమానకా మీ పెద్దవాళ్ళ పట్టుదల దావాగ్నిలో చెల్లి జీవితం దగ్ధంచేస్తారా? మీరుచేసిన పాపాన్ని గూర్చి మీరేమైనా ఆలోచిస్తున్నారా!" అని అన్నాడు

మా నాన్నగారు "ఏ మిటో యిగుడ్డొచ్చి పిల్ల స్కెర్రిచించిందట సంఘమునకు నన్నారా? మళ్ళా అనుకున్నారా! అన్నారు

మా అన్నయ్య తన పట్టుదల వీడలేదు

మా అన్నయ్య మా అత్తవారింటికి వెళ్లి వారితో ఏమి మాట్లాడినాడో ఏమో వాళ్ళే తెలియాలి గాని మంచి రోజు చూసి నాకు కానుకలనిన వస్తువులూ నాకిచ్చి మా చిన్నన్నయ్య నన్ను మా అత్తవారింటికి తీసుకొని వెళ్ళాడు నేను మనస్సులో మా చిన్నన్నయ్యకు, దేవుళ్లకు నమస్కరించి మా అత్తవారిట్లో కాలుపెట్టాను

అత్తవారింట్లో ప్రవేశించానే గాని, ఇంట్లోవారి ఆదరణను కించెత్తయినా పొందలేక పోయాను

సూర్యుడు తనచాడ్డితే చుక్కలన్నీ మక్కలౌతాయి భర్త ఆదరణ ఉంటే లోకులూ ఆదరిస్తారు కాని, తన భార్య అన్నదికి ఒక్కర్తే ఆ ఇంట్లో ఉన్నదనేది తెలియగట్టు నా భర్త ప్రవర్తించేవారు ఆలాంటప్పుడు తితిమ్మి వారికి అ ఇష్టం కాక నా బ్రతుకు సుఖంగా ఎలా వుంటుంది?

ఇంటిదు చాకిరీచేసి నేకండిన పదార్థాలు అందరికీ పడ్డించేదాను కాని నాభర్తకు మా అత్తగారు పడ్డించేవారు ఆమెలేనప్పుడు ప్రక్కనేఉన్న మా పెద్దత్తగారువచ్చి పడ్డించేవారు నా భర్త భోజనానంతరం గొడ్డవాడిలో నిద్రించడానికి వెళ్ళిపోయేవారు ఇట్లా సంవత్సరం జరిగినా నా భర్తతో నేనే మాట్లాడి ఎరుగను అత్తవారింటికొచ్చిన కొత్తలోనే మాకిన్న వారింటికి వెళ్ళాను, వారిలో ఎట్టి సంబంధాలు పెట్టుకోనకుండా మీరు చెప్పినట్లు మెలగేదనని నాతో బాండు రాయించుకొన్న కారణంగా కన్న వారింటికి పోనీనేను పగటంతా చాకిరీ చేసి రాత్రి నిద్రపట్టక ఆలోచిస్తూ కూర్చుండేదాను

నా భర్త వజ్ర హృదయుడైనా, వారిచక్కని రంగులభరితమైనవస్తువు వారి దగ్గరకు లాక్కుపెళ్ళినా మనస్సు వారికంత దగ్గరగా వెళ్ళదో వారు నాకంతదూరముగా మెలిగేవారు. ఆదరించేవారు ఓదార్చేవారు లేని నా బ్రతుకు పై నాకే అసహ్యంవేసి పట్టుదలనే ప్రధానంగా స్థాపించారు

* * *

బొంబాయిలో జరుగుతూన్న టెన్నిస్ పోటీల్లో, ఆసియా ఛాంపియన్ అయిన కృష్ణన్ ఆస్ట్రేలియా ఆటగాడు వుడ్‌బాక్‌ను ఫైనల్సులో ఓడించాడు డబుల్సులో కృష్ణన్, నరేంకుమార్‌లు వుడ్‌బాక్, అక్కార్ అలీలపై ఫైనల్సులో నెగ్గారు

* * *

భారత జాతీయ హాకీపోటీల్లో హైద్రాబాద్, ఆంధ్ర జట్టులు రెండూ ఓడిపోయాయి

ఈ పోటీల్లో అందరకూ ఆశ్చర్యం కల్గించినదేమంటే పంజాబుపై మహారాష్ట్ర విజయం సాధించడం

ఈ పోటీల్లో యువకుల్కి, నడివయస్కులకీగల తేడా ఏమిటో బోధపడింది పంజాబు జట్టులో అనుభవమున్నవారున్నారు కాని నడివయస్కులలోని వారు తక్కువ ఆటలో వారికి చిక్కర దమ్ములేక, ఓడిపోవడం సంభవించింది

(క్రీడాభిలాషి)



సర్వీసెస్ ఆటల పోటీల్లో ఉత్తమ ఎత్తలెట్టుగా వచ్చిన మిల్కాసింగ్ శ్రీ కృష్ణమోహన్ బహుమతులు పంచారు

క్రీడారంగం సమీక్ష

విజయవాడ, గుంటూరు, బందరు పట్టణాలు ఆటల పోటీలతో కళకళలాడినవి ఈ పోటీల్లో, హైస్కూలు, కళాశాల విద్యార్థినులుకూడా అత్యంత ఉత్సాహంతో పాల్గొని క్రీడారంగానికొక విశిష్టతను చేకూర్చారు బందరులో జరిగిన గుంటూరు మండల సెకండరీ పాఠశాల బాలుర పోటీల్లో ఛాంపియన్ అయిన వి పాండురంగారావు (కె కలూరు)కూ, గుంటూరులో జరిగిన జంతుకళాశాల స్త్రీల పోటీల్లో ఛాంపియన్‌గా వచ్చిన అఖండభాను (ఏలూరు)కూ, గుంటూరు మండల కృష్ణాజిల్లా, ఆంధ్రబాలికల పోటీలో ఛాంపియన్ అయిన పెన్మెత్స భారతికి (విజయవాడ) జేజేలు

బాలికలూ, యువతులూ ఈవిధంగా క్రీడారంగంలో ముందంజవేసి, బాలురతో సమానంగా అన్నిరంగాల్లోనూ సమానంగా పురోగమించాలి సిగ్గు తెరను తొలగించుకుని ఈ విధంగా ముందంజవేసే యువతులూ, బాలికలకూ వారి నైపుణ్యాన్నీ సామర్థ్యాన్నీ తరింతి పెంపొందించేందుకు వారి తలిదండ్రులూ, హైస్కూలు, కళాశాలాధికారులూ రంగ ప్రోత్సాహమివ్వాలి ఆ నాడే క్రీడారంగంలో వెనుకబడిన మన ఆంధ్రకు భావిలోనైనా వెలుగు దొరుకుతుంది పురోగమించడం జరుగుతుంది

గుంటూరులో జరిగిన జంతుకళాశాల స్త్రీల పోటీల్లో అఖిలభాను 75 మీటర్ల పరుగులోనూ, హైజంప్‌లోనూ మొదటిస్థానం సంపాదించింది వందమీటర్ల ఎరుగులోనూ, బ్రాడ్ జంప్‌లోనూ రెండవస్థానం సంపాదించింది ఆమె ఏలూరు సెంట్ థెరీసా కళాశాలా విద్యార్థిని ఆ మెతో పాటుగా ఆకళాశాల విద్యార్థిని అయిన కృష్ణకుమారికూడాతనప్రతిభను బాగానే చాటింది

అదేవిధంగా గుంటూరు మండలమూ, కృష్ణాజిల్లా, ఆంధ్ర స్త్రీల పోటీల్లోనూ, విజయవాడ విక్టోరియా గరల్స్ హైస్కూలు విద్యార్థిని కుమారి ఎ భారతి ఎక్కువమార్కులు సంపాదించుకుని ఛాంపియన్‌గా గెలుపొందింది జాతీయ ఆటల పోటీల్లో కూడా పాల్గొంటూ ఈ మె మరికొన్ని విజయాలను సంపాదించాలని ఆశిస్తున్నాం

విజయవాడలో జరిగిన గ్రామసీమల ఆటల పోటీల్లో, ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టుకు జట్టు ఛాంపియన్ ఎప్పుడు లభించింది వ్యక్తి ఛాంపియన్ షిప్పు దక్షిణ రైల్వేకు చెందిన శ్రీ దేవదానం సాధించుకున్నారు

ఈ సారి జరిగిన ఆటలపోటీల్లో అభివృద్ధి కన్పిస్తుందని నిస్సందేహంగా చెప్పవచ్చు ఈ పోటీల్లో ఆంధ్రకు సంబంధించినంతవరకూ కొన్ని కొత్త రికార్డులు స్థాపించబడ్డాయి కొత్తరికార్డులు స్థాపించాలన్న ఆకాంక్ష క్రీడాకారుల్లో వున్నప్పుడూ, అందుకుతగిన ప్రోత్సాహం వున్నపుడే వారిలోవున్న ఆకాంక్షా, ఆసక్తీ ద్విగుణీకృతమయి, సత్ఫలితాలిస్తుంది పురుషుల పోటీల్లో మొత్తం 9 కొత్త రికార్డులు స్థాపించబడ్డాయి ఈ రంగంలో అభివృద్ధికి కృషిచేస్తున్న ఆంధ్ర ఎల్రిక్ అసోసియేషన్ వారభివందనీయులు ఇక ముందుకూడా ఈ అసోసియేషన్ వారు మన 'క్రీడారంగం మరింత మెరుగు కాంతులతో వెల్లివిరిసేటందుకై క్రృషి చేస్తారనిఆశ

బాలుర పోటీల్లో బి రామమోహన్

'దేవదత్తం (వారపత్రిక) ఎడిటర్ కె సభా చిత్తూరు నుండి ప్రచురణ

యువజనోత్సవాలు

గుంటూరులో ఆంధ్రప్రదేశ్ యువజనోత్సవాల సందర్భంలో, ప్రజా యువజన సమాఖ్య అటల పోటీలు నిర్వహించింది భారీ ఎత్తున జేయాలనే సంకల్పంతో యువజన సమాఖ్యచేసిన ఈ విస్తృతయత్నం ఆంధ్ర ప్రదేశ్‌లో కేవలం ప్రజలపై ఆధారపడి ఉన్న ఏ స్వతంత్ర సంస్థ ఇంతవరకూ జేయలేదనే నిర్వివాదం ఇటువంటి విస్తృత ప్రయత్నంచేసిన యువజన సమాఖ్య వారికభినందనలు

యువజన సమాఖ్యవారు జేసిన ఈ సన్నాహాలూ, ఏర్పాటుచేసిన ఈ ఆటల పోటీలు భావికి స్థిరమైనపునాదిని కల్పిస్తాయి పునాదివేయడంతో సంతృప్తి చెందక, ఆ పునాదిపై సౌధాన్ని నిర్మించడానికి యువజనులందరూ బద్ధకంకణులై నిర్విరామంగా కృషిచేసినవారే, ఆ పునాదికి అత్యంత విలువ ఏర్పడుతుంది ఆసియా లైటువెయిట్ లిఫ్టరుగా ప్రథమ స్థానంసంపాదించిన శ్రీ కామేశ్వర రావుగారికి ఈ ఉత్సవాలకు ప్రారంభించు గౌరవాన్ని కల్పించిన యువజన సమాఖ్యవారభివందనీయులు క్రీడారంగంలో యువజన సమాఖ్యవారు చేయబోయే కార్యక్రమాలకు అధికారులూ, అధికారులూ కూడా తమ తమ అమూల్య ప్రోత్సహాన్నివ్వాలి

* * *

సర్వీసెస్ ఎథలెట్టు పోటీల్లో, మిల్కాసింగ్ అత్యుత్తమ భారతీయ ఎథలెట్‌గా నిర్ణయింపబడ్డాడు ఆతడు కాశ్మీరు స్పష్టించిన దగ్గరదూరం పరుగెత్తుటలో తన పూర్వ రికార్డును తానే అధిగమించి మరల ఒక క్రొత్త రికార్డుస్థాపించాడు అదేవిధంగా మారథాన్ పరుగులో లాల్ చందూ, 50 వేల మీటర్ల నడకలో జోర్‌సింగ్ కొత్త రికార్డులను



బేబీ రాధ, వయస్సు 6 సం.

ఆర్థికరంగం

(8 వ పేజీ తరువాయి)

4,00,000 కిలోవాట్ల ప్రమాణానికి విస్తరణ (9) కోయ్నా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రంలో మరో 2 లక్షల కిలోవాట్ల విద్యుత్పత్తి (10) ఉత్తర ప్రదేశ్‌లో సింగ్రౌలీ అనేచోట, 2 లక్షల 50 వేల కిలోవాట్ల విద్యుదుత్పత్తి కేంద్రం

ఈ పథకాలకు ప్రస్తుతం 180 కోట్లు అవుతుందన్నది తాత్కాలికంగా అంచనా అనీ, యిని నిర్మించేసరికి దాదాపు రు 409 కోట్లవరకు కావచ్చు ననీ సోవియట్ అంగుకుకూడా సదసిద్ధత చూపుతూందనీ టైమ్స్ ఆఫ్ ఇండియా బిలేఖరి అంటున్నాడు

సోవియట్ యిచ్చే అప్పు 12ఏళ్లలో వస్తురూపంలో తీర్చవచ్చు వడ్డీ నూటికి 2½ రూపాయలు (అమెరికా ఇంగ్లండు తదితర దేశాలు వేసే వడ్డీ నూటికి 5 నుండి 6 వరకు ఉంది)

మరో కోణంనుంచి చూస్తే దేశం పోలెండు తృతీయ ప్రణాళికకు రు 15 కోటు అప్పు యివ్వడానికి అంగీకరించింది ఇందుపై సంప్రదింపులు పూర్తి అయ్యాయి ఈ అప్పుకూడా సోవియట్ పలెనే వస్తు మార్పిడిపద్ధతిపై తీర్చవచ్చును వడ్డీ నూటికి 3 రూపాయలు

అల్యూమినియం ఉత్పత్తికి, తుప్పు నాగం ఖనిజాన్ని శుద్ధిచేయడానికి, మెషీన్ టూల్స్ ఫ్యాక్టరీ నిర్మాణానికి బొగ్గును శుద్ధిచేసే ఫ్యాక్టరీ నిర్మాణానికి ఈ సహాయాన్ని నిని యోగిస్తారు భారతదేశాన్నండి ముడిఇనుము, ముడి మాంగనీస్ పోలెండ్ దిగుమతి చేసు, కుంటుంది

ఇదే విధంగా తూర్పు జర్మనీ, జకోస్లావేకియా తదితర దేశాలుకూడా తృతీయ ప్రణాళికకు సహాయ కార్యక్రమాలు తలపెట్టాయి

* * *

రాజస్థాన్‌లోని సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రం మూడున్నర సంవత్సరాల క్రితం ప్రారంభించబడింది 75 లక్షల రూపాయలు నిలువగల వ్యవసాయ యంత్రాలను ఇందుకు సోవియట్ బహుమతిగా యిచ్చింది ఇందులో ట్రాక్టర్లు, నాగళ్ళు,నూర్పిడి యంత్రాలు మొదలైనవి ఉన్నాయి

ఈ వ్యవసాయ క్షేత్రంలో మొత్తం 31,670 ఎకరాలకు 22 670 ఎకరాలు వ్యవసాయానికి, 3 వేల ఎకరాలు ద్రాక్షతోటలకు 1500 ఎకరాలు పశుపోషణ కార్యాలకు, 4500 ఎకరాలు గృహనిర్మాణానికి, రోడ్లకు,పంట కాలువలకు విడదీశారు

1958 లో ఎనిమిదిలక్షల రూపాయల విలువచేసే 89 వేల మణుగుల ఆహారధాన్యాలు పండించాయి మూడున్నర సంవత్సరాల క్రితం వ్యవసాయానికి ఎందుకూ పనికిరాదనుకున్న ఈ ఎడారి భూమి ఇప్పుడు పచ్చగా పంటలతో, ద్రాక్షతోటలతో కళకళలాడుతోంది

ప్రధాని కృష్చేవ్ మొన్న ఈ వ్యవసాయ క్షేత్రం సందర్శించారు ఈ వ్యవసాయ క్షేత్రం మేనేజరు మేజర్ జనరల్ మహదేవసింగ్ ప్రధాని కృష్చేవ్‌ను ఆహ్వానించుతూ ఒకప్పుడు ఎగుడుదిగుడుగాఉన్న ఈప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చడానికేగాక, వ్యవసాయంలో నూతన పద్ధతులు అవలంబించడానికి కూడా సోవియట్ యంత్రసహాయం కారణభూతమైందని తమ కృతజ్ఞత తెలిపారు ప్రభుత్వ యాజమాన్యన యంత్రసహాయంతో ప్రారంభించిన ఈ పెద్ద వ్యవసాయ క్షేత్రం జయప్రదంగా దూసుకుపోతుందనీ, ఈ వ్యవసాయ క్షేత్రంలో సోవియట్ వ్యవసాయ ప్రవీణులు భారతీయులతో భుజా భుజం కలిపి వారితో తింటూ, పని చేస్తూ సోదరులవలె సహాయపడుతున్నారని అన్నారు

సోవియట్ మొదట ఇచ్చిన యంత్రాలేగాక ఆ తరువాత యంత్రాలకు కావలసిన విడిభాగాలకు, అదనపు ఎరికరాలనుకూడా యిస్తూంది

భారత - సోవియట్ ఆర్థిక సహాయంతో మరో కొత్తరంగం కూడా ప్రారంభం కావడానికి సూరత్‌ఘర్ నాందికాగలదని "బ్లిట్జ్" విలేఖరి రమేశ్ సాంగ్వీ అంటున్నాడు సోవియట్ అధ్యక్షుడు మార్షల్ వోరోషిలోవ్‌తో వచ్చిన సోవియట్ ఉపప్రధాని కోజ్లోవ్ ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనాన్ని చూచిన వ్యవసాయాన్ని యాంత్రీకరణమొనర్చడంలో సోవియట్ అనుభవాన్నంతను యివ్వడానికి తాము సంసిద్ధంగా ఉన్నామని భారతప్రభుత్వానికి తెలియజేశారు సహకార పద్ధతి, యాంత్రీకరణ తమవ్యవసాయంలో బ్రహ్మాండమైన అభివృద్ధి తీసుకొనివచ్చాయని తెలిపారు

సూరత్ ఘర్‌లో వ్యవసాయ క్షేత్రం విజయం పొందడం వలన తృతీయ ప్రణాళికలో ఇటువంటివే మరికొన్ని వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పడానికి ప్రధాని శ్రీ నెహ్రూ సుముఖంగా ఉన్నారని ఈ వ్యవసాయ క్షేత్రం మేనేజరు శ్రీ మహదేవ్

(మిగతా 7వ పేజీలో)

ఏమయ్యా హిస్టరీ పరీక్ష మీకు విభ్రాంతి కలుగుండా చేసినట్లుంది కాఫీకి వస్తారా! అన్నారు

ఆ ఈ ఒక్క పరీక్షలోనే కాదు జీవిత పరీక్షలో కెగ్గాలనేది ఆలోచిస్తున్నాను అంటూ ఉమ, అనుమాలు లేచారు

నేను వచ్చిన మూడు సంవత్సరాల అనంతరం విడాకు లివ్వండనని, నాకు మావారికి జీవితంలో కలవదని ఎప్పుడు చూచినా పుటింటిదగ్గరనే వుంటానని కోర్టులో నాపై ఫిర్యాదు చేశారు మా అత్తవారు "విడాకు లిచ్చి మరల చెల్లికి వివాహం చేయడం మంచిదని నోటీసుచూచిన మా చిన్నన్నయ్య అన్నాడు తతిమ్మా అన్నయ్యా అంగీకరించలేదు, అమ్మా అంగీకరించలేదు

అయినా అంతా కోర్టుకెక్కాక్కాక పరిస్థితి వచ్చింది ఉభయులవైపు పెద్దవాళ్ళు యీ నాడు కాకపోయినా కొన్నాళ్ళకైన